
ఆంధ్రజ్యోతి ***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 1 ఫిబ్రవరి 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.131	190	216
సూర్యాపేట	రూ.130	190	210
నల్లగొండ	రూ.129	187	213

ఉష్ణోగ్రత గరిష్ఠం 31.0 । కనిష్ఠం 16.4

నిర్మలమ్మ కరుణించేనా?





లోక్‌సభ ఎన్నికల ముంగిట కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ గురువారం ప్రవేశపెట్టనున్న తాత్కాలిక బడ్జెట్‌పై అందరి దృష్టి నెలకొంది. వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం చేజిక్కించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాల్లో అధిక సీట్లు సాధించాలని ఇప్పటికే కేంద్రం కార్యాచరణను అమలులో పెట్టింది. అందుకు ఈ బడ్జెట్‌ను జనరంజకంగా కేంద్రప్రభుత్వం రూపొందించినట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. తాత్కాలిక బడ్జెట్ అయినా, ఇందులో పలు కీలక ప్రకటనలుంటాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

- ఎన్నికల బడ్జెట్‌పై అందరిచూపు
- నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రమంత్రి
- కలగానే మిగిలిన కొత్త రైళ్లు, డబుల్ లైన్లు
- ఈసారైనా బుల్లెట్ రైలు వచ్చేనా?

● (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

కొత్త రైల్వే లైన్లు, కొత్త రైళ్లు, జాతీయ రహదారులు, కేంద్రం నుంచి కీలకమైన ప్రాజెక్టులకు నిధుల మద్దతు ఉంటుందనే ఆశతో గడచిన తొమ్మిదేళ్లుగా ఎదురుచూసినా ఉమ్మడి జిల్లాకు ఆశించిన స్థాయిలో ప్రాజెక్టులు దక్కలేదు. గత లోక్‌సభలో ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎంపీలు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ నేతలు కావడం, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ బీఆర్ఎస్‌కు చెందిన నేత కావడంతో నిధుల కేటాయింపుల్లో కేంద్రం వివక్ష ప్రదర్శించిందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లోనైనా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యమివ్వాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

గత బడ్జెట్‌లో కేటాయింపులే..

ఉమ్మడి జిల్లాకు కేంద్రం ఏటా బడ్జెట్‌లో రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తున్నా అది ప్రకటనలకే పరిమితం అవుతోంది. బీబీనగర్-నడికుడి డబ్లింగ్‌కు గత బడ్జెట్‌లో రూ.750కోట్లు ప్రకటించినా ఈ ప్రాజెక్టు పట్టాలెక్కలేదు. మిర్యాలగూడ-డోర్నకల్ కొత్త రైల్వే లైన్ సర్వేకు ఆదేశించినా, ఇంకా పూర్తి డిజైన్ అమలులోకి రాలేదు. విష్ణుపురం-మోటమర్రి మధ్య ఉన్న 90కి.మీ సింగిల్‌లైన్‌ను డబ్లింగ్ చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నా నిధుల కేటాయింపులు లేవు. ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే ఈ మార్గం వెంట ఉన్న సిమెంట్ పరిశ్రమలతో పాటు దామరచర్లలో నిర్మాణంలో ఉన్న 4,000 మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ప్రయోజనకరంగా ఉంటుంది.




2020-2021 నుంచి ఈ ప్రతిపాదనలు ఉన్నా, నిధుల కేటాయింపు లేదు. అంతేగాక, ఉమ్మడి జిల్లా ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న హైదరాబాద్-విజయవాడ బుల్లెట్ రైలు కలగానే మిగిలింది. ఇటీవల సికింద్రాబాద్ నుంచి వైజాగ్ మధ్య ప్రవేశపెట్టిన వందేభారత్ రైలు వరంగల్, విజయవాడ మీదుగా వైజాగ్ వెళ్తుంది. ఈ రైలును సికింద్రాబాద్ నుంచి జిల్లా మీదుగా విజయవాడ, వైజాగ్‌కు నడిపిస్తారని అప్పట్లో చర్చసాగింది. అయితే రైల్వే లైన్ డబ్లింగ్ కాకపోవడంతో పాటు పట్టాల పటిష్ఠత లేకపోవడంతో సాధారణ రైళ్లను మాత్రమే గంటకు 60కి.మీ వేగంతో నడిపిస్తున్నారు. బుల్లెట్ రైల్‌ను హైదరాబాద్-విజయవాడ మధ్య నడిపితే ఇటు రాష్ట్ర ప్రజలతోపాటు, అటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రజలకు సైతం ప్రయోజనకరంగా ఉంటుంది. హైదరాబాద్-విజయవాడకు రెండు రైలు మార్గాలు ఉన్నాయి. అందులో ఒకటి కాజీపేట మీదుగా 349కి.మీ, రెండోది మిర్యాలగూడ మీదుగా 313కి.మీ. 65వ నెంబరు జాతీయ రహదారికి సమాంతరంగా రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే 250కి.మీ.లోనే విజయవాడకు చేరుకునే అవకాశం ఉంది. హైదరాబాద్-చిట్యాల వరకు విజయవాడ-జగ్గయ్యపేట వరకు ఇప్పటికే రైల్వే ట్రాక్ ఉంది. చిట్యాల-జగ్గయ్యపేట మధ్య కొత్త ట్రాక్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అందుకు గతంలో భూసేకరణ కూడా చేపట్టారు. హైదరాబాద్-విజయవాడ మధ్య బుల్లెట్ రైలు ప్రతిపాదన కేంద్రం వద్ద ఉన్నా ప్రతీసారి బడ్జెట్‌లో మొండి చేయే దక్కింది.

65వ నెంబర్ జాతీయరహదారి విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ లభించేనా?

ఉమ్మడి జిల్లా మీదుగా వెళ్లే 65వ నెంబర్ జాతీయరహదారి విస్తరణకు కేంద్రం నిధులివ్వాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారిని ఆరులైన్లుగా విస్తరించాలని గత ఎంపీ, ప్రస్తుత ఆర్‌అండ్‌బీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్రమంత్రులను పలు పర్యాయాలు కలిసి నివేదికలు, ప్రతిపాదనలు సమర్పించారు. తాజా, బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తారని అంతా ఎదురుచూస్తున్నారు.

ఉద్యానం, మత్స్యశాఖకు కేటాయింపులుండేనా?

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తోటల విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. ఉద్యాన పంటలు ఉమ్మడి జిల్లాలో 1.20లక్షల ఎకరాలకు మించిలేని పరిస్థితి ఉంది. ఒకప్పుడు దేశంలోనే అత్యధికంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 3.75లక్షల ఎకరాల్లో తోటలు ఉండేవి. ఓ వైపు తోటల విస్తీర్ణం తగ్గుతున్నా, కేంద్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేలా కేటాయింపులు ఉండటంలేదు. గత బడ్జెట్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు కేవలం రూ.2,220కోట్లు మాత్రమే కేటాయించింది. ఆత్మనిర్భర్ హార్టికల్చర్ క్లీన్ ప్లాంట్ పథకం ప్రవేశపెట్టిన కేంద్రం దీని ద్వారా వ్యాధి నిరోధకత, నాణ్యత కలిగిన ప్లాంటింగ్ కోసం మొక్కలను సరఫరా చేసేందుకు నిర్ణయించినా బడ్జెట్ కేటాయింపులు సరిపోలేదు. నూతనంగా ప్రవేశపెట్టిన మత్స్య సంపద యోజనకు కూడా గత బడ్జెట్‌లో కేంద్రం రూ.6,000కోట్లు మాత్రమే కేటాయించింది.



నిధుల కేటాయింపుపై ఆశలు

నవోదయ విద్యాలయాల్లో సదుపాయాల కల్పన, కేంద్రీయ విద్యాలయాల అప్‌గ్రేడేషన్, ఎయిమ్స్ అభివృద్ధికి నిధుల కేటాయింపుతో పాటు భూదాన్‌పోచంపల్లిలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు, ప్రతిపాదిత నూతన జాతీయ రహదారి నిర్మాణానికి ఈ బడ్జెట్‌లోనైనా నిధులిస్తారని ప్రజలు ఆశగా ఉన్నారు. పోచంపల్లిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) ఏర్పాటు కోసం కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు ప్రతిపాదనలు పంపింది. ఐఐహెచ్‌టీని మంజూరు చేస్తే ఇక్కడి హ్యాండ్‌లూమ్ పార్కులో ఉన్న భవనాల్లో కోర్సులను ప్రారంభించే అవకాశం ఉంది. యునెస్కో అనుబంధ సంస్థ అయిన ప్రపంచ పర్యాటక సంస్థ నుంచి ఇటీవల పోచంపల్లికి ప్రపంచ ఉత్తమ పర్యాటక గ్రామం అవార్డు దక్కింది. దీంతో అభివృద్ధికి ప్రత్యేక నిధులు వస్తాయని నేత కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సీపీఎస్ రద్దుపై ఉద్యోగుల ఆశలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులను ఇబ్బంది పెట్టేలా ఉన్న సీపీఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కేంద్రం స్పందించాలని వారు కోరుతున్నారు. ఉద్యోగుల వేతనం నుంచి కోత విధించే ఆ మొత్తాన్ని షేర్ మార్కెట్‌లో ఉంచడం వల్ల పెన్షన్ తగ్గుతుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీఎఫ్ ఆర్‌డీఏ చట్టాన్ని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని ఉద్యోగులు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా ఇన్‌కంట్యాక్స్ స్లాబ్‌లను సవరించాలని ఉద్యోగులు కోరుతున్నారు. దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందోనని చర్చ సాగుతోంది.





వ్యవసాయం, ఇతర రంగాలపై ఆశలు

కేంద్ర ప్రభుత్వం గత ఏడాది కిసాన్ డ్రోన్స్‌ను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఇది ఆచరణలో అమలుకు నోచుకోలేదు. వరి, ఇతర పంటల ఉత్పత్తుల కొనుగోలుకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పినా, కొనుగోలు సమయానికి వచ్చేసరికి రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. ఆధునిక పద్ధతుల్లో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేటాయింపులు ఉండడంలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా సుమారు 11.50లక్షల మంది వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారు. గత బడ్జెట్‌లో బీడు భూముల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసి సాయం అందిస్తామని చెప్పినా అమలు కాలేదు. ఇది అమలైతే ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయ రంగంలో కూలీల కొరతను అధిగమించేందుకు అద్దె ప్రతిపాదికన ఆధునిక వ్యవసాయ పరికరాలను అందజేస్తామని కేంద్రం ప్రకటించింది. దీంతో ఉమ్మడి జిల్లాలో 7లక్షల మంది చిన్న, సన్నకారు రైతుల్లో ఆశలు చిగురించగా అవి అడియాశలుగానే మిగిలాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేయూతలో భాగంగా పలు సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నిధులు మంజూరు చేయాల్సి ఉంది. డిండి ఎత్తిపోతల వంటి పథకాలకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని సుదీర్ఘకాలంగా జిల్లా వాసులు ఎదురుచూస్తున్నారు. ఈ బడ్జెట్‌లోనైనా ఉమ్మడి జిల్లాకు చెందిన సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం చేయూత ఇవ్వాలని జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉంటే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గతంలో కేంద్రం హామీ ఇచ్చింది. అయితే ఆశించిన స్థాయిలో ప్రోత్సాహం లేకపోవడంతో పారిశ్రామిక రంగం ముందడుగు వేయడం లేదు. కేంద్రం ప్రకటన చేసినా బ్యాంకర్లు పలు కారణాలు చూపుతూ రుణాలు ఇవ్వడం లేదని ఔత్సాహికులు చెబుతున్నారు. దీనికితోడు అంగన్‌వాడీ కేంద్రాలపై వరాలు గుప్పించినా, ఆశించిన స్థాయిలో ఈ కేంద్రాలు ఆధునికీకరణ జరగలేదు. ఇప్పటికీ చాలా అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె ఇళ్లలోనే కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 18 ప్రాజెక్టుల పరిధిలో 4,166 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటికి పెద్దగా లబ్ధి జరిగింది లేదు.

రూ.25వేల కోట్లు కేటాయించాలి



పామాయిల్ సాగును పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాలి. ఆయిల్‌పామ్ సాగుకు కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్రం 40శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. మన రాష్ట్రంతో పాటు దేశంలో వంట నూనెల కొరత తీరేందుకు ఆయిల్‌పామ్ సాగు ప్రధాన మార్గం. ఇతర నూనెల పంటల సాగు కష్టతరం కాగా, యేడాది కింత తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం 12 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం డ్రిప్ యంత్రాలపై సబ్సిడీ ఇస్తోంది. దీంతో పెద్ద కమతాల్లో ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావడంలేదు. డ్రిప్‌పై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీలకు 90శాతం, ఓసీలకు 80శాతం సబ్సిడీ ఉంది. ఈ బడ్జెట్‌లో నిధులు పెంచి ఆయిల్‌పామ్ సాగుకు 12ఎకరాలుగా ఉన్న డ్రిప్ పరిమితిని ఎత్తివేయాలి. అన్ని వర్గాల రైతులకు 100శాతం సబ్సిడీ ఇవ్వాలి. అప్పుడే ఆయిల్‌పామ్ సాగు పెరుగుతుంది. విదేశాల నుంచి వచ్చే పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంచితే కూడా దేశంలో ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు మంచి ధర లభిస్తుంది.

రామకృష్ణారెడ్డి, ఆయిల్ ఫెడ్ రాష్ట్ర మాజీ చైర్మన్

జాతీయ చేనేత విధానాన్ని రూపొందించాలి



చేనేత రంగం సజీవంగా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ (జాతీయ చేనేత విధానం) రూపొందించి, అమలు చేయాలి. ఇప్పటి వరకు టెక్స్‌టైల్ పాలసీ మాత్రమే ఉంది తప్ప చేనేత పాలసీ లేదు. బడ్జెట్‌లో చేనేత, జౌళిశాఖకు కలిపి నిధులు కేటాయిస్తున్నందున చేనేత రంగానికి అన్యాయం జరుగుతోంది. ఈ బడ్జెట్‌లోనైనా చేనేతకు ప్రతేకంగా నిధులు కేటాయించాలి. కేంద్ర పభుత్వం చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీ రద్దు చేయాలి. జాతీయ స్థాయిలో చేనేత కార్మికుల సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి తగినన్ని నిధులు కేటాయించాలి. ఇప్పటికే చేనేతకు 11 రకాల పేటెంట్లు ఉన్నా అమలుకు నోచుకోవడం లేదు. వీటిని పటిష్ఠంగా అమలుచేయాలి.

కూరపాటి రమేష్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రైతులకు పెట్టుబడి సహాయం అందించాలి



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయానికి నిధులు పెంచి రైతులకు రాష్ట్ర ప్రభుత్వంతో సమానంగా పెట్టుబడి సాయం అందించాలి. డీజిల్, యంత్రాలు, పరికరాలు, విత్తనాలు, ఎరువుల ధరలు, కూలీల రేట్లు పెరిగాయి. ఏ పంట సాగు చేయాలన్నా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. మద్దతు ధర కూడా రైతులకు గిట్టుబాటు కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే వానాకాలం సీజన్ నుంచి ఎకరాకు ఏడాది రూ.15,000 ఇవ్వనుంది. కేంద్రం కూడా రూ.15,000 పెట్టుబడి సాయం అందించేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి.

దామోదర్‌రెడ్డి, సీపీఐ నాయకుడు ● మోత్కూరు

ఆదివాసీల అభివృద్ధికి 'పీఎం-జన్‌మన్'

● అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

నల్లగొండ టౌన్, జనవరి 31: ఆదివాసీల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం జనజాతి ఆదివాసీ న్యాయ మహాభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నాలుగు మండలాలు, ఎనిమిది చెంచు హ్యాబిటేషన్లలో చేపట్టే కార్యక్రమాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖతోపాటు ఎనిమిది అనుబంధ మంత్రిత్వశాఖలు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయన్నారు. కేంద్రం 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి రూ.24,104కోట్లను బడ్జెట్‌లో కేటాయించిందన్నారు. జిల్లాలో తిరుమలగిరి (సాగర్), చందంపేట, గుండ్లపల్లి, నేరేడుగొమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయినపల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద 281 కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులు వెంటనే అందజేయాలన్నారు. స్వయం సహాయక గ్రూప్‌ల ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. వీటిని ఎంపీడీవోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆదివాసీలకు కిసాన్ క్రెడిట్, పీఎం క్రెడిట్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి రాజ్‌కుమార్, ఆర్డీవోలు రాములు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తిసాగుతో దిగుబడులు

● కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

డిండి, జనవరి 31: అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుచేసి రైతులు అధిక దిగుబడి సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై రైతులకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. పత్తి మొక్కల పెరుగుదల, హార్మోన్ల పిచికారీ, పెట్టుబడి, ఆదాయం, తదితర విషయాలను ఆయన వివరించారు. శాస్త్రవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎరువుల వినియోగం, పత్తి కర్రను నేలలో కలియదున్నడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అధిక సాంద్రత పత్తిసాగు విధానంలో సాళ్ల మధ్య 90 సెంటీమీటర్ల దూరం ఉండాలని, మొక్కల మధ్య 15 సెంటీమీటర్ల దూరం ఉండేలా విత్తనాలను నాటాలని సూచించారు. ఈ పద్ధతిలో ఎకరాకు 25వేల మొక్కల వరకు సాగు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పేట రాధ, వెంకటయ్య, ఏవో నాగేశ్వర్‌రావు, మురళి, విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దయ్య, చక్రవర్తి, వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

● ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

భువనగిరి అర్బన్, భువనగిరి టౌన్, సూర్యాపేటఅర్బన్, నల్లగొండ, జనవరి 31: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నేటి నుంచి కొనసాగనున్నాయి. ప్రాక్టికల్స్‌కోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. వార్షిక పరీక్షల గడువు సమీపిస్తుండడంతో ముందుగా ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి చేస్తున్నారు. కళాశాలల్లో ప్రాక్టికల్స్ కోసం ల్యాబ్‌లను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రాక్టికల్స్ పరీక్షలు జిల్లాలో ప్రతీసారి నామమాత్రంగానే జరుగుతున్నాయి. ప్రాక్టికల్స్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు రాష్ట్ర ఇంటర్ బోర్డు జంబ్లింగ్ విధానాన్ని అమలు చేయాలని గతంలో ఆలోచనలు చేసింది. కానీ జూనియర్ కళాశాలల యజమాన్యాల ఒత్తిళ్లకు తలొగ్గి జంబ్లింగ్ విధానాన్ని విరమించుకుంది. దీంతో ఏ కళాశాలల్లో చదివే విద్యార్థులు అదే కళాశాలల్లో ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలోని ఎక్కువ శాతం కళాశాలల్లో ల్యాబ్‌ల నిర్వహణ సక్రమంగాలేదు. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు, రసాయనాలు కూడా అందుబాటులో లేవన్న విమర్శలున్నాయి. కేవలం ప్రాక్టికల్స్ పరీక్షల సమయంలో మాత్రమే వాటిని ఏర్పాటుచేసి తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఉదయం 9 గంటల నుంచి..

నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్స్ పరీక్షలను జనరల్ సైన్స్, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టారు. జనరల్ సైన్స్ విద్యార్థులకు, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు జరగనున్నాయి.



	యాదాద్రి	సూర్యాపేట	నల్లగొండ
మొత్తం కళాశాలలు	40	77	93
పరీక్షా కేంద్రాలు	54	53	104
ఒకేషనల్ విద్యార్థులు	1,423	2800	2804
జనరల్ సైన్స్ విద్యార్థులు	1,304	5100	15,583
మొత్తం విద్యార్థులు	2,727	7900	18,387

సెలవులే అధికం

ప్రభుత్వ కళాశాలల్లో నిర్వహించనున్న పరీక్షలకు సెలవులు అడ్డు రావడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలగనుందనే అభిప్రా యం వ్యక్తమవుతోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రా రంభమైన ప్రాక్టికల్ 28 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కా నున్నాయి. జనవరి, ఫిబ్రవరిలో అధికసెలవులు రావడంతో ఉత్తీర్ణత శాతంపై ప్రభావం చూపుతుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తాం



జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్‌తోపాటు వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం. ముందుగా ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం. ల్యాబ్‌లలో పరికరాలు, రసాయనాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నాం. ఎక్కడ కూడా అక్రమాలకు తావు లేకుండా అధికారులను నియమించాం. విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి.

భాను నాయక్, ఇంటర్మీడియట్ హైపవర్ కమిటీ మెంబర్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరువు ఛాయలు

● సాగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట 2న ధర్నా
● రైతు సంఘం రాష్ట్ర నేత ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 31: ఉమ్మడి జిల్లాను కరువు ఛాయలు అలుముకున్నాయని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీశైలం అన్నారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సాగర్ ఆయకట్టు, ఎస్ఎల్‌బీసీ వరదకాలువ కింద బోర్లు, బావులు, చెరువులు ఆధారంగా 30శాతం మాత్రమే రైతులు వరి నాట్లు వేశారన్నారు. వర్షాలు లేక చెరువులు, కుంటలు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు ఎండిపోయాయన్నారు. వరి పొట్ట దశలో ఉన్న సమయంలో పంటపొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎకరానికి రూ.25వేలకు పైగా రైతులు అప్పులుతెచ్చి పెట్టుబడి పెట్టారని, వారు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. సాగర్‌లో ప్రస్తుతం 520 అడుగుల నీరు ఉందని, మరో 15 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. వెంటనే సాగర్ నుంచి నీటిని విడుదల చేసి ఆయకట్టుతోపాటు ఎస్ఎల్‌బీసీ వరదకాలువ కింద పంటలను కాపాడాలన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో 2వ తేదీన సాగర్ ప్రాజెక్ట్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నల్లగొండ రూరల్, జనవరి 31: అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను వారు సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అంగన్‌వాడీ వ్యవస్థను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. పేదలకు పౌష్ఠికాహారం అందకుండా చేసేందుకు కేంద్రం పూనుకుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాదూరి లక్ష్మి, ప్రమీల, మణిరూప, రేణుక, జ్యోతి, యాదమ్మ, ప్రకృతాంబ, సునంద, సముద్రమ్మ, సరస్వతి, సునీత పాల్గొన్నారు.



సీఐటీయూ నాయకులకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పంచాయతీల్లో ప్రత్యేక పాలన



గ్రామపంచాయతీల్లో నేటి నుంచి ప్రత్యేక పాలన కొనసాగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1,740 గ్రామాలకు ప్రత్యేక అధికారులు రేపటి నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. విద్యాశాఖ అధికారులు మినహా మిగతా శాఖల ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించారు.

వివరాలు 7లో..

విద్యుత్ స్తంభం కూలి యువకుడి మృతి

మేళ్లచెర్వు, జనవరి 31 : సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలో విద్యుత్‌స్తంభం కూలి యువకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం మండల సిరిపురం గ్రామానికి చెందిన కరుణాకర్ నూతనంగా కరెంటు స్తంభాలు, విద్యుత్ వైర్లు లాగే పనికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం మేళ్లచెర్వు మండలంలో నూతన కరెంటు స్తంభం ఎక్కి విద్యుత్ వైరు లాగుతుండగా ప్రమాదవశాత్తు స్తంభం పడిపోగా, దాని కిందపడి కరుణాకర్ తీవ్రంగా గాయపడ్డాడు. సహచరులు అతడిని కోదాడలోని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని ఎస్‌ఐ తెలిపారు. కరుణాకర్ తల్లి సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అతడికి భార్య, కుమార్తె ఉన్నారని ఎస్‌ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు రైలు కింద పడి మహిళ..

నల్లగొండ, జనవరి 31 : నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రమాదవశాత్తు రైలు కింద పడి మహిళ మృతి చెందింది. నల్లగొండ రైల్వేస్టేషన్ మహిళా ఎస్‌ఐ సాలకమ్మ తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం నుంచి కర్నూలుకు వెళ్తున్న ప్రత్యేక రైలులో బుధవారం ఉదయం ఆరు గంటలకు నల్లగొండ స్టేషన్‌లో రైలు ఆగిన సందర్భంగా ధనలక్ష్మి అనే మహిళ రైలు దిగుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.


బెల్ట్‌షాపుల్లో పోలీసుల తనిఖీలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 31 : యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురంలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపులపై ఎస్‌ఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. వాయిల్లపల్లిలో వణం వెంకటేష్ మద్యం విక్రయిస్తుండగా చాకచక్యంగా పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ వద్ద రూ.లక్షకు బైండోవర్ చేశారు. అదేవిధంగా పుట్టపాక గ్రామానికి చెందిన అశోక్ గతంలో మద్యం విక్రయించే కేసులో బైండోవర్ కాగా మరోసారి మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అతడిపై పోలీసులు కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపర్చారు. బైండోవర్‌ను అతిక్రమించినందుకు అతడికి రూ.50 వేల జరిమానా విధించారు. బెల్ట్‌షాపు నిర్వాహకులకు మద్యం విక్రయించిన చౌటుప్పల్ బాలాజీ వైన్‌షాప్, గట్టుప్పల్‌లోని శ్రీలక్ష్మీ మద్యం దుకాణాలపై కూడా కేసు నమోదు చేశారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

ధాన్యం శుభ్రం చేయించిన కమీషన్‌దారుడికి అడ్తి అసోసియేషన్ జరిమానా

సూర్యాపేట సిటీ, జనవరి 31: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కూలీలను పెట్టి శుభ్రం చేయించినందుకు బుధవారం ఓ కమీషన్‌దారుడికి అడ్తి అసోసియేషన్ జరిమానా విధించింది. నిబంధనల ప్రకారం మార్కెట్‌లో మార్కెట్‌లో ధాన్యం శుభ్రం చేసినందుకు రూ.5వేలు జరిమానా వేసినట్లు అడ్తి అసోసియేషన్ అధ్యక్షుడు ఓరుగంటి గోపాలరావు తెలిపారు. జరిమానా విషయం తన దృష్టికి రాలేదని మార్కెట్ కార్యదర్శి బీవీ రాహుల్ తెలిపారు. టెండర్‌కు ముందు వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రం చేస్తే కలిగే లాభనష్టాలపై అడ్తి అసోసియేషన్ సభ్యులతో చర్చిస్తానన్నారు. అసోసియేషన్ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధాన్యం శుభ్రంగా ఉంటే మంచి ధర వస్తుంది. మంచి ధర వస్తే రైతులకు లాభం జరుగుతుంది కదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ధాన్యం రాశులను శుభ్రం చేయిస్తే కమీషన్‌దారులకు కలిగే నష్టం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ అంటే ఉత్పత్తులను విక్రయించే స్థలమని, అక్కడ ఉత్పత్తులను శుభ్రం చేసుకునే స్థలం కాదని, అందుకే జరిమానా విధించినట్లు అసోసియేషన్ సభ్యులు చెబుతున్నారు.

సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల


ఎడమ కాల్వలోకి విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్, జనవరి 31 : నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వకు అధికారులు బుధవారం సాయంత్రం నీటిని విడుదల చేశారు. ఖమ్మం పట్టణ తాగునీటి అవసరాల కోసం పాలేరు జలాశయాన్ని నింపేందుకు రోజుకు 6,000 క్యూసెక్కుల చొప్పున మూడు రోజుల పాటు రెండు టీఎంసీల మేర నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని, రైతులు మేజర్లు, మైనర్ల వద్ద షట్టర్లు ఎత్తి నీటిని వాడుకోరాదన్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు 1000 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల ప్రారంభించి గంట, గంటకు 1000 క్యూసెక్కులు పెంచుతూ 6000 క్యూసెక్కుల వరకు విడుదల చేస్తామన్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.5050 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 520 అడుగులుగా(149.2750 టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి ఎడమ కాల్వ ద్వారా 2,000 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 900 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 7,661 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 10,561 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా ఎగువ నుంచి ఎటువంటి నీటి రాక లేదు.

పంచాయతీల్లో ప్రత్యేక పాలన



- నేటి సాయంత్రంలోగా సర్పంచ్‌ల నుంచి రికార్డుల స్వాధీనం
- ఉమ్మడి జిల్లాలో 1,740 గ్రామాలకు అధికారుల నియామకం
- రేపటి నుంచి బాధ్యతలు చేపట్టనున్న ప్రత్యేక అధికారులు
- విద్యాశాఖ మినహా మిగతా శాఖల ఉద్యోగులకు బాధ్యతలు

నల్లగొండ/ సూర్యాపేట సిటీ, జనవరి 31 : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1,740 గ్రామపంచాయతీల్లో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానుంది. సర్పంచ్‌ల పదవీకాలం ఈ నెల 1న ముగుస్తుండటంతో ఇకపై పాలన బాధ్యతలను అధికారులు చేపట్టనున్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాకపోవడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడు జిల్లాల నుంచి ప్రతిపాదించిన ప్రత్యేక అధికారుల జాబితాకు ఏ క్షణమైనా ఆమోదం లభించనుంది. విద్యాశాఖ ఉద్యోగులు మినహా ఇతర శాఖలన్నింటి నుంచి ఉద్యోగులను ప్రత్యేక అధికారులుగా తీసుకోనున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఉపతహసీల్దార్లు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యానశాఖ అధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, టైపిస్టులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. నల్లగొండ జిల్లాలో 844గ్రామాలకు, సూర్యాపేట జిల్లాలో 475గ్రామాలకు, యాదాద్రి జిల్లాలో 421 గ్రామాలకు ప్రత్యేకఅధికారులను నియమించనున్నారు.

నేటి సాయంత్రంలోగా రికార్డులు స్వాధీనం

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారుల పాలన నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1,740 గ్రామపంచాయతీలకు చెందిన రికార్డులను సర్పంచుల నుంచి గురువారం సాయంత్రం ఐదు గంటల్లోగా రికార్డులను స్వాధీనం చేసుకోనున్నారు. ఇప్పటికే అన్నిగ్రామాల సర్పంచ్‌లకు రికార్డులను అప్పగించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల నుంచి రికార్డులు, చెక్ బుక్‌లు, డిజిటల్ బుక్‌ల కీలను స్వాధీన చేసుకోనున్నారు. గురువారంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్నందున వాటిని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా రికార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం డిజిటల్ సంతకాల కీలు పెన్‌డ్రైవ్‌ల రూపంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల వద్ద ఉన్నాయి. వాటిని పంచాయతీ కార్యదర్శులు సాధీనం చేసుకోనున్నారు. ఫిబ్రవరి 2 నుంచి విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం డిజిటల్ సంతకాల కీలను ఇవ్వనుంది. ఇప్పటివరకు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్‌పవర్ ఉండగా ఇకపై ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వనున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి వారి ఇద్దరి సంతకాలతో నిధులు డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది.

పాత బిల్లులు చెల్లించి ఆదుకోవాలి



గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం. గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేపట్టాం. తమ గ్రామంలో మన ఊరు మన బడి కోసం రూ.కోటి అప్పులు చేసి పనులు చేపట్టాం. నేటి వరకు నయా పైసా విడుదల కాలేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించి ఆదుకోవాలి. సర్పంచ్‌గా పదవీకాలం సంతృప్తికరంగా ఉన్నా బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నాం.

● దండ రేణుకఅశోక్‌రెడ్డి, సర్పంచ్, భైరవునిబండ, శాలిగౌరారం

స్పెషల్ ఆఫీసర్ల నియామకానికి ఏర్పాట్లు

ప్రభుత్వఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ల నియామకానికి అన్ని ఏర్పాట్లుచేశాం. విద్యాశాఖ మినహా అన్ని ప్రభుత్వశాఖల నుంచి అధికారులను గుర్తించి స్పెషల్ ఆఫీసర్ల నియామకం కోసం ఒక జాబితాను రూపొందించాం. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడగానే ప్రొసీడింగ్స్ ఇస్తారు. ప్రస్తుత సర్పంచ్‌లు శుక్రవారం 5 గంటల తరువాత డిజిటల్ కీ, చెక్‌బుక్‌లు అందజేయాల్సి ఉంటుంది.

● విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి

అక్రమంగా చెరువులో మట్టితవ్వకాలు చేపడితే చర్యలు

చండూరు రూరల్, జనవరి 31 : అనుమతుల్లేకుండా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని విజిలెన్స్ డీఈఈ బాలకృష్ణ హెచ్చరించారు. బుధవారం నల్లగొండ జిల్లా చండూరు మండలం ఇడికూడ, తాస్కానిగూడెం, కోటయ్యగూడెం గ్రామాల్లోని చెరువుల్లో విజిలెన్స్ అధికారులు, జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు, భూగర్భగనుల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. చర్లగూడెం రిజర్వాయర్ కోసం తరలిస్తున్న ఇడికూడ చెరువు మట్టిని అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఏ మేరకు అనుమతులున్నాయి, ఎంత మేరకు పూడిక తీస్తున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పత్రాలు చూపించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ ప్రస్తుతం అందుబాటులో లేరని మట్టిని తరలిస్తున్న సిబ్బంది తెలపడంతో అసహనం వ్యక్తం చేశారు. పెద్దఎత్తున మట్టిని తరలిస్తున్నా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని స్థానిక అధికారులపై మండిపడ్డారు. వెంటనే మట్టిని తరలిస్తున్న వాహనాలను నిలిపివేశారు. చెరువుల్లో ఎక్కడపడితే అక్కడ పెద్దగుంతలను తీసి మట్టి తవ్వకాలు చేపట్టడంతో చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా మట్టిని తవ్వకాలు చేయడాన్ని గమనించి అధికారులను మందలించారు. సంబంధిత అధికారులు తవ్వకాలకు సంబంధించిన అనుమతిపత్రాలు అందజేసి, పూర్తి స్థాయి నివేదిక అందించాలన్నారు. ఆయన వెంట భూగర్భగనులశాఖ అధికారి నాగమని, నీటిపారుదల శాఖ ఏఈ రఘు, ఆర్ఐ మధు ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనృసింహుల తిరుకల్యాణం


తిరువీధుల్లో వెండి జోడు సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 31: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం నిత్యవిధి కైంకర్యాలు శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో వైభవంగా కొనసాగాయి. వేకువజామున గర్భాలయంలోని స్వయంభువులను సుప్రభాతంతో మేల్కొలిపిన ఆచార్యులు నిజాభిషేకం, నిత్యార్చనలు నిర్వహించారు. ప్రధానాలయ దక్షిణ నైరుతి దిశలోని ప్రాకార మండపంలో హోమ పూజలు చేపట్టి ఉత్సవమూర్తులకు గజవాహన సేవోత్సవం నిర్వహించారు. దేవతల సేనానాయకుడు విశ్వక్సేనుడికి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చనలు, అష్టోత్తర పూజల్లో భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్యారాధనలు, కొండకింద వ్రత మండపంలో సత్యనారాయణస్వామి వ్రతాలు శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.15,65,336 ఆదాయం సమకూరిందని, సుమారు 10 వేల మంది లోపు భక్తులు యాదగిరిక్షేత్రాన్ని సందర్శించినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

దేవాదాయశాఖ మంత్రిని సన్మానించిన జేఏసీ చైర్మన్ రమేష్‌బాబు

రాష్ట్ర దేవాలయాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, గుట్ట ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజవెల్లి రమేష్‌బాబు బుధవారం దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండ సురేఖను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలదండలతో సన్మానించి యాదగిరి లక్ష్మీనృసింహుడి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన మంత్రిని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ముందుగా అర్చకబృందం, వేద పండితులు ఆమెకు స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గుట్ట ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు జూశెట్టి కృష్ణ, దయానంద్, ప్రధానకార్యదర్శి మంద స్వామి, కోశాధికారి ముద్దసాని కృష్ణస్వామి, ఉపప్రధానార్చకులు సురేంద్రాచార్యులు, అర్చకులు కిరణ్‌కుమారాచార్యులు, అరుణ్‌కుమారాచార్యులు, వేదపండితులు పవన్‌కుమారశర్మ ఉన్నారు.

ఘర్షణకు దారితీసిన పంచాయతీ భవన ప్రారంభోత్సవం


కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

నిడమనూరు, జనవరి 31 : నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం పార్వతీపురంలో పంచాయతీ కార్యాలయ భవన ప్రారంభోత్సవం ఘర్షణకు దారితీసింది. బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్ ఏర్పాట్లు చేయగా, ఎమ్మెల్యేను పిలవకుండా ఎలా ప్రారంభిస్తారని కాంగ్రెస్ నాయకులు అడ్డుకుని, శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. ఇరువర్గాలు ఈ ఘర్షణపై పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నాయి. గ్రామంలో అరగంట పాటు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నిడమనూరు మండలం తుమ్మడం శివారులో ఉన్న పార్వతీపురాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయడంతో వంకా బ్రహ్మన్న పంచాయతీ మొదటి సర్పంచ్‌గా కాంగ్రెస్ తరఫున గెలిచారు. కొన్నాళ్ల తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. పంచాయతీ భవనం కోసం ప్రభుత్వం రూ.20 లక్షల ఈజీఎస్ నిధులు మంజూరు చేయగా భవనం నిర్మించారు. నిర్మాణం పనులు ఇంకా పూర్తికాలేదు. భవనాన్ని పంచాయతీరాజ్ శాఖకు కూడా అప్పగించలేదు. కానీ సర్పంచ్ పదవీకాలం ముగుస్తుండటంతో నూతన భవనాన్ని ప్రారంభించేందుకు సర్పంచ్ బ్రహ్మన్న ఏర్పాట్లుచేశారు. కానీ స్థానిక ఎమ్మెల్యేకు గాని, సంబంధిత అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. భవనాన్ని ప్రారంభించేందుకు శిలాఫలకం ఏర్పాటుచేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడకు చేరుకుని స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండా భవనాన్ని ఎలా ప్రారంభిస్తారని, ప్రోటోకాల్ పాటించరా అంటూ ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల నడుమ కొంతసేపు ఘర్షణ జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు శిలాఫలకాన్ని ధ్వంసంచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేసి అక్కడినుంచి పంపించారు. సమాచారం తెలియడంతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ బీఆర్ఎస్ నాయకులతో గ్రామాన్ని సందర్శించి కాంగ్రెస్ కార్యకర్తలు ధ్వంసం చేసిన పంచాయతీ శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల చర్యను ఖండించారు. అభివృద్ధిలో పోటీపడాలి కానీ అధికారం ఉందన్న అహంతో దాడులు చేయడం సరికాదన్నారు. శిలాఫలకం ధ్వంసం చేసిన మద్దిపూడి రాంబాబు, వేములపల్లి వెంకట్‌రావు, కంచి శ్రీను, కుంభం విజయ్ అనే నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. తమపై దురుసుగా ప్రవర్తించారని బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్ వంకా బ్రహ్మన్న, గౌండ్ల సత్యనారాయణ, నక్క సైదులు, శివాల కృష్ణమూర్తిపై కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బావమరిది హత్య కేసులో జీవితఖైదు

పెద్దఅడిశర్లపల్లి/ నల్లగొండ టౌన్, జనవరి 31 : బావమరిది హత్య కేసులో బావకు జీవితఖైదు పడింది. నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన సీత ముత్యాలుకు జీవితఖైదు విధిస్తూ నల్లగొండ సెషన్స్ జడ్జి ఎం నాగరాజు బుధవారం తీర్పునిచ్చారు. ఈ హత్య కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.పీఏపల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన ఆడ్ల మారయ్య కుమార్తె ముత్యాలమ్మను తిరుమలగిరి గ్రామానికి చెందిన సీత ముత్యాలుకు ఇచ్చి 20 ఏళ్ల క్రితం వివాహం చేశాడు. భార్యాభర్తల మధ్య గొడవలతో ముత్యాలమ్మ తల్లిగారింటికి వచ్చి ఉంటోంది. దీంతో పలుమార్లు పంచాయితీ పెట్టినా ఫలితం లేకపోవడంతో భార్య తన వద్దకు రాకపోవడానికి మామ మారయ్య, బావమరిది అంజయ్య కారణమని, వారిపై కక్ష పెంచుకుని 2017 మే 24నగొర్రెల షెడ్ ముందు నిద్రిస్తున్న బావమరిది అంజయ్యను గొడ్డలితో నరికి హత్య చేశాడు. అంజయ్య తండ్రి మారయ్య ఫిర్యాదు మేరకు నిందితుడు సీత ముత్యాలుపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. అనంతరం ఆధారాలు కోర్టుకు సమర్పించగా బుధవారం విచారణ అనంతరం నిందితుడు ముత్యాలుకు జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. కేసు విషయంలో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకు అందజేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ కె.శివరాంరెడ్డి, ఏ.రంజిత్‌రెడ్డి, పీపీ నందనపల్లి శ్రీనివాస్, పీసీలు శంకర్‌రాజు, సీడీవో వెంకటేశ్వర్లు, నరేందర్, మల్లికార్జున్‌ను నల్లగొండ జిల్లా ఎస్పీ చందనాదీప్తి అభినందించారు.

బెదిరించి నగదు చోరీ

నేరేడుచర్ల, జనవరి 31 : గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోను ఆపి యజమానిని బెదిరించి చోరీ చేశారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన బెందు వీరబాబు(42) భార్యతో కలిసి ఊరూరు తిరిగి కూరగాయల విక్రయిస్తుంటాడు. ప్రతి రోజూ ఉదయం మూడు గంటల సమయంలో వీరబాబు ఒక్కడే ఆటోలో నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామం నుంచి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కూరగాయల మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వచ్చి భార్యతో కలసి కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తారు. రోజు మాదిరిగానే మంగళవారం తెల్లవారుజామున పెంచికల్‌దిన్న నుంచి తెలగరామయ్యగూడెం మీదుగా బోడలదిన్న శివారుకు రాగానే బైక్‌పై వెనక నుంచి వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఆటోను అడ్డగించి ఆటోలో ఉన్న యజమాని వీరబాబును బెదిరించి ఆయన వద్ద ఉన్న రూ.15వేల నగదు, 6 గ్రాముల బంగారపు ఉంగరాన్ని బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ పరమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సీఐ రామలింగారెడ్డి ఆదేశాలమేరకు స్పెషల్‌టీంను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు అపహరణ

చౌటుప్పల్ రూరల్, జనవరి 31: యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం జాతీయరహదారిపై మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మహిళ మెడ నుంచి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించారు. చౌటుప్పల్‌కు చెందిన ఓ మహిళ దండుమల్కాపురం ఆందోళ్‌మైసమ్మ దేవాయలం సమీపంలో రోడ్డుపై నిలబడి ఓ వ్యక్తితో మాట్లాడుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు మహిళ మెడ నుంచి బంగారు పుస్తెలతాడును అపహరించి పారిపోయారు. ఈ మేరకు ఆ మహిళ చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటనా స్థలాన్ని ఏసీపీ మొగిలయ్య, సీఐ అశోక్‌రెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

మూత్రవిసర్జనకు రైలు దిగిన బాలుడు

- తిరిగి వచ్చేసరికి వెళ్లిపోయిన రైలు
- దర్యాప్తు చేసి అక్కకు అప్పగించిన రైల్వే పోలీసులు


రైల్వేస్టేషన్‌లో లోకేష్‌ను అక్క జియాద్రికి అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

భువనగిరి టౌన్, జనవరి 31: మూత్రవిసర్జన కోసం రైలు నుంచి దిగిన బాలుడిని బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీసులు, బాలల పరిరక్షణ విభాగం అధికారులు కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన రాజు భార్య శివాద్రి అనారోగ్యానికి గురికావడంతో వైద్యచికిత్సల నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు.భార్యతో పాటు భర్త కూడా ఆసుపత్రిలోనే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తల్లిని చూసేందుకు బుధవారం కొత్తగూడెం నుంచి వారి పిల్లలు లోకేష్(13), జియాద్రి(16) కాకతీయ రైలులో బయలుదేరారు. ఈ క్రమంలో రైలు భువనగిరి రైల్వేస్టేషన్‌కు చేరుకున్న వెంటనే లోకేష్ మూత్రవిసర్జన కోసం దిగాడు. తిరిగి రైలు వద్దకు చేరుకునే లోపే రైలు వెళ్లిపోయింది. దీంతో లోకేష్ ఆందోళనగా రైల్వే ప్లాట్‌ఫాంపై తిరుగుతుండగా గమనించిన రైల్వేపోలీసులు ఆరాతీశారు. అతడు చెప్పిన ఫోన్ నెంబర్ ఆధారంగా రైలులో వెళ్తున్న జియాద్రికి ఫోన్ చేశారు. అప్పటికే తమ్ముడి కోసం రైలులో వెతుకుతున్న జియాద్రి రైల్వే పోలీసుల నుంచి వచ్చిన ఫోన్ సమాచారం ఆధారంగా బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో దిగి రోడ్డు మార్గంలో భువనగిరి రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. అప్పటికే రైల్వే పోలీసులు చైల్డ్ లైన్ టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారమిచ్చారు. లోకేష్‌ను, జియాద్రిని వేర్వేరుగా విచారించి ఇరువురు అక్కాతమ్ముడిగా నిర్ధారించుకున్నారు. అనంతరం లోకేష్‌ను ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ మోయినోద్దీన్ ఉమెన్, జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్స్ కృష్ణారావు, సత్యనారాయణ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ దశరథ తదితర అధికారులు సిబ్బంది అక్క జియాద్రికి అప్పగించడంతో కథ సుఖాంతమైంది.

ఓటరు నమోదు ప్రక్రియ పూర్తిచేయాలి

మర్రిగూడ, జనవరి 31: బూత్ స్థాయిలో ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాస్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు కోసం నమోదు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలన్నారు. రెండు, మూడు రోజుల్లోనే వాటిలో ఉన్న వాటిని సవరణ చేసి ఆన్‌లైన్ చేయాలన్నారు. సమావేశంలో డీటీ తారక్‌రామన్, ఆర్ఐ బషీర్, పాండురంగారెడ్డి తదిదతరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

హాలియా, జనవరి 31: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావునాయక్ కోరారు. హాలియాలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో కమిటీలు వేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భగవాన్‌నాయక్, ధనావత్ భాస్కర్‌నాయక్, ధనావత్ ధన్‌సింగ్‌నాయక్, డాక్టర్ రవినాయక్, జటావత్ రవినాయక్, కేతావత్ బిక్షనాయక్, రమావత్ రవినాయక్, బాణావత్ సక్రునాయక్ పాల్గొన్నారు.

'పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలి'

నల్లగొండ టౌన్, జనవరి 31: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5,6వ తేదీల్లో నిర్వహించే పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన సైదులు పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలో బుధవారం వాల్ పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు రాజకీయంగా 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో నాయకులు రాపర్తి భాస్కరాచారి, సింగం శ్రీకాంత్, మంగిలిపల్లి శ్రవణ్, శ్రీనివాసాచారి, సిద్దు, అజయ్, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు జనార్ధనశర్మ మృతి తీరనిలోటు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 31: సీనియర్ జర్నలిస్టు నందిబొట్ల జనార్ధనశర్మ మృతి పాత్రికేయ లోకానికి తీరనిలోటని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని రెడ్డికాలనీలో శర్మ పార్థివదేహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పత్రికా రంగంలో సుమారు మూడు దశాబ్దాలపాటు సేవలందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ శర్మ రాసిన వార్తా కథనాలతో పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద శర్మ చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలువేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మునిసిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, జర్నలిస్టు యూనియన్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, పందుల సైదులు, సీనియర్ జర్నలిస్టులు కళిమెల నాగయ్య, అస్లాం, అయూబ్, నాజిమ్, నాగాచారి, నరేందర్‌రెడ్డి, రమేష్, యాదగిరి, మనోజ్ ఉన్నారు.

వీధివ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 31: పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉండే వీధి వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ అన్నారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వీధివ్యాపారులతో సమావేశం నిర్వహించారు. సాగర్‌రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు తలెత్తకుండా కేటాయించిన ప్రదేశాల్లో తోపుడుబండ్లు ఉంచుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట సిబ్బంది నాగరాజు, క్రాంతికుమార్, కిరణ్, అక్రమ్, మనోహర్‌రెడ్డి, లింగారెడ్డి ఉన్నారు.

'డాన్‌బోస్కో సేవలు అజరామరం'

చండూరు, జనవరి 31: డాన్‌బోస్కో సేవలు అజరామరమైనవి క్యాథలిక్ ఫాదర్లు అన్నారు. బుధవారం చండూరులోని డాన్‌బోస్కో సహాయ మాత చర్చిలో పునీత డాన్‌బోస్కో పండగ నిర్వహించారు. ప్రపంచంలోని 140 దేశాల్లో డాన్‌బోస్కో సంస్థలను స్థాపించి నిరుపేద, అనాథ విద్యార్థులు, యువతను చేరదీసి, వారికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి ఎదుగుదలకు దోహదం చేశారని అన్నారు. కార్యక్రమంలో ఫాదర్ రాజేస్, ఫాదర్ బాలశౌరీ, ఫాదర్ నరేష్, అర్థప్ప, జోసెఫ్, సిస్టర్లు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

కాంట్రాక్టు పనుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

నల్లగొండ టౌన్, జనవరి 31: విద్యుత్‌శాఖలో చేపట్టే కాంట్రాక్ట్ పనులకు సంబంధించి రూల్‌ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రుద్రాక్షి రవి డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ ఎస్ఈకి బుధవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా సర్కిల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన జీవోలను అమలుచేయడంలో కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా రవిచంద్ర, సూరారపు పరమేష్, దాసరి నరేందర్, ప్రవీణ్, పాపకంటి సైదులు, వెంకన్న, లక్‌పతినాయక్ పాల్గొన్నారు.

వేలం ద్వారా చెర్వుగట్టుకు రూ.49.69లక్షల ఆదాయం

నార్కట్‌పల్లి, జనవరి 31: చెర్వుగట్టు దేవస్థానం పరిధిలో వివిధ అంశాలకు సంబంధించి బుధవారం నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా రూ.49.69లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో సిరికొండ నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది కాలపరిమితికి షాపుల అద్దెలు, వడి బియ్యం సేకరించే హక్కులు పొందడం ద్వారా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.34,42,457 అదనపు ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండోమెంట్ డివిజన్ పరిశీలకురాలు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వానికి దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న పున్న కైలాష్

మునుగోడు రూరల్, జనవరి 31: కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత బుధవారం గాంధీభవన్‌లో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి తాను చేసిన సేవలను ఉద్యమాలను గుర్తించి అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రాంబాబునాయుడు, బాలకృష్ణనేత, జగన్‌యాదవ్, నాగార్జునగౌడ్, చింటు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం



గుర్రంపోడులో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



మర్రిగూడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

గుర్రంపోడు, జనవరి 31: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజే శారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లో భాగంగా రూ.లక్షతో పాటు తులం బంగారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, నాయకులు తగుళ్ల సర్వయ్యయాదవ్, నూదిని జగదీష్‌రెడ్డి, ఎంపీటీసీ కుప్ప రాములు, చనమళ్ల జగదీష్‌రెడ్డి, కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, రంగినేని నర్సింహారావు, కరుణాకర్‌రావు, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు తీసుకోవాలి : బాలునాయక్

దేవరకొండ: మండలంలోని గ్రామాలు, తండాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులను కోరారు. మండలం షైనంపల్లి, మర్రిచెట్టుతండా, తాటికోలు, పద్మట్‌పల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మిషన్‌భగీరథ ద్వారా అన్ని గ్రామాలు, తండాలకు కృష్ణాజలాలు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాన్‌యాదవ్, తాటికోల్ సర్పంచ్ జూలూరి బాలనారాయణధనలక్ష్మీగౌడ్, లోకసాని శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ వేణుధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి, ఘడియగౌరారం, రోటిగడ్డతండా, గొడుకొండ్ల, వీటీనగర్‌లలో అభివృద్ధి పనులను శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ కొండూరు భవానిపవన్‌కుమార్, ఎంపీడీవో ఎల్. రాజు, పంచాయతీరాజ్ డీఈ జీవన్‌సింగ్, డీసీసీ ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, రాటకొండ నరేంద్ర ప్రసాద్, కాయితి జితేందర్‌రెడ్డి, ఎరుకుల వెంకటయ్యగౌడ్, ముచ్చర్ల యాదగిరి, యాచారపు యాదయ్యగౌడ్, ఎండీ. ఖలీల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధించాలి : రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండలకేంద్రానికి చెందిన మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి సహకారంతో సమకూర్చిన స్టడీ మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కంప్యూటర్ గది ఉన్నప్పటికి కంప్యూటర్‌తో పాటు బోధకులు ఎవరూ లేరని, తరుచూ పాఠశాలలోకి కోతులు వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని సమస్యలతో పాటు మౌలిక వసతులను పరిష్కరించాలంటూ విద్యార్థులు ఎమ్మెల్యేకు విన్నవించారు. రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థిని తపస్సీ బేగం ఇంగ్లీష్‌లో ధారాళంగా మాట్లాడడంతో ఎమ్మెల్యే అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివ స్వరూపరాణి, వెంకటేశ్వర్లు, అభిలాష్, ఆంజనేయులు, ప్రవీణ్, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ క్రిష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారంలో బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు

జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు అహంకారపూరితం : వీరేశం

నార్కట్‌పల్లి,నకిరేకల్, కట్టంగూరు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు ఆహంకార పూరితమైనవని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి మండలం గోపాలయపల్లిలో గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. నకిరేకల్ పట్టణ సుందరీకరణే లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలో జరిగిన మాస్టర్ ప్లాన్ పునర్విభజన సమావేశంలో మాట్లాడారు. గత పాలకులు పట్టించుకోకపోవడంతోనే పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయన్నారు. కట్టంగూరు మండల ంలోని ముత్యాలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధి నవుళ్లగూడెంలో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే సామేలు

శాలిగౌరారం: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ఉట్కూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బొమ్మగాని లింగయ్య కుటుంబానికి రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. కుటుంబాలను పార్టీ అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందాల సమరంరెడ్డి, కుర్ర లింగయ్య, పాకాల సతీష్, వేముల గోపినాథ్, రంగు భిక్షంగౌడ్, శీలం శంకర్, దేవనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాంపై రాజకీయ కుట్ర తగదు



మిర్యాలగూడలో నిరసన తెలుపుతున్న టీజేఎస్ నాయకులు

నల్లగొండ టౌన్, జనవరి 31: ప్రొఫెసర్ కోదండరాంపై రాజకీయ కుట్ర తగదని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గవర్నర్ కోటాలో ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిని న్యాయస్థానంలో తప్పుడు సమాచారం ఇచ్చి అడ్డుకోవడమేమిటని ప్రశ్నించారు. కోదండరాంపై మాజీ సీఎం కేసీఆర్ కుట్రలు కొత్తేమీ కాదని, తొమ్మిది సంవత్సరాలుగా అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కోదండరాం పోటీ చేస్తే వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఓడించారన్నారు. అనేక కేసులు పెట్టి వేధించారని అన్నారు. కేసీఆర్ చేస్తున్న కుట్రలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమకారులు వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు పగిళ్ల ఆంజనేయులు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దాసరి నరసింహ, మామిడాల ప్రవీణ్, అక్కినపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేయడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి లావూరి క్రాంతికుమార్ అన్నారు. ఈ తతంగంలో మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి తెలిపారు. కార్యక్రమంలో సైదా, లచ్చీరాం, రవీందర్‌నాయక్, మంగునాయక్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

పదవులు శాశ్వతం కాదు

నల్లగొండ రూరల్, చిట్యాలరూరల్, కనగల్, మాడ్గులపల్లి, జనవరి 31: పదవులు శాశ్వతం కాదని జడ్పీటీసీ వంగురి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దె సుమన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. సర్పంచులు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి అందరి మన్ననలు పొందారని అన్నారు. పదవీకాలం ముగిసిన మండలంలోని 31మంది సర్పంచులను అధికారులు, ఎంపీటీసీలు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను సన్మానించారు. గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు సర్పంచులు తెలిపారు. సర్పంచులుగా ప్రజలకు సేవలందించడం సంతృప్తినిచ్చిందని దోరెపల్లి, అమ్మగూడెం, కనగల్ సర్పంచులు ఐతగోని యాదయ్యగౌడ్, సింగం కోటేష్, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్ అన్నారు. పదవీకాలం ముగియడంతో సర్పంచులను సన్మానించారు. మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ సర్పంచ్ అఫ్జల్‌ను, వార్డుసభ్యులను పంచాయతీ సిబ్బంది సన్మానించారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

నార్కట్‌పల్లి, జనవరి 31: ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్‌కుమార్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎరువుల షాపులను బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. నిర్ణీత ధరకే విక్రయించాలని, ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఏఓ వెంట మండల వ్యవసాయ అధికారి వై.గిరిప్రసాద్, ఏఈవోలు ఉన్నారు.

మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్, జనవరి 31: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ హెచ్-101 రాష్ట్ర నాయకుడు మేడి యదగిరి అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. స్పాట్ బిల్లింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమావేశంలో కాంచనపల్లి కిరణ్, పర్ని చంద్రశేఖర్‌రెడ్డి, మంచాల సుధాకర్, గోపగాని కృష్ణ, శివశంకర్, అశోక్, కత్తుల యాదగిరి, విక్రమ్, రవి ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : రవీంద్రకుమార్

దేవరకొండ, జనవరి 31: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింతపల్లి మండలం గొల్లపల్లికి చెందిన కున్‌రెడ్డి జంగయ్య కుటుం బానికి మంజూరైన ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును బుధవారం అందజే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, నీల రవికుమార్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాసాని గిరి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు: మండలంలోని గార్లబాయిగూడెంకు చెందిన పర్వతం నర్సమ్మ ఇటీవల పాముకాటుతో మృతిచెందింది. బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లిలో అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, మల్లారం సర్పంచ్ దాసరి సంజయ్, బీఆర్ఎస్ నాయకులు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, వంగూరి సైదులు, గాదపాక కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 31: ప్రజాయుద్ధనౌక గద్దర్ ఆశయ సాధనకు కృషిచేయాలని సామాజికవేత్త జాడి రాజు, టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అన్నారు. గద్దర్ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ ప్రత్యేక పాత్రపోషించారని కొనియాడారు. కార్యక్రమంలో టీటీఎఫ్ ప్రభాకర్, రామయ్య, డేగవీటీ, దశరథ నాయక్, మల్లేష్‌యాదవ్, సుదర్శన్, వెంకటయ్య, నాగునాయక్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

వేములపల్లి, జనవరి 31: ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం, స్నాక్స్ అందిస్తున్న దాతల సహకారం అభినందనీయమని రావులపెంట జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. పాఠశాలలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందించడానికి సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.5వేలు, వార్డు సభ్యుడు వంగాల సంజీవచారి రూ.5వేలు, ఉప సర్పంచ్ సైదులు రూ.3వేలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, ఏలేటి వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, చాడ విజయనిర్మల, నాగలక్ష్మీ, సీఆర్‌పీ నాగరాజు పాల్గొన్నారు.

భువనగిరిపై నీలిజెండా ఎగరవేద్దాం

చండూరు రూరల్, జనవరి31: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరిలో నీలిజెండా ఎగరవేద్దామని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు రాజు పిలుపునిచ్చారు. మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నూటికి 90శాతం ఉన్న బహుజనులు ఏకమైతే అధికారం మనదేనని, వచ్చే ఎన్నికల్లో పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలన్నారు. కార్య క్రమంలో బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి అందోజు శంకరాచారి, యేకుల రాజారావు, ఏర్పుల అర్జున్, గిరి నర్సింహ, నాయకులు పూదరి ధనుంజయ్, అంజన్, గండ్ర నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల నిషేదంపై తీర్మానం

చండూరు రూరల్, జనవరి31: మండలంలోని కస్తాల గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టు షాపులను స్వచ్ఛందంగా మూసి వేస్తున్నట్లు ఆ గ్రామ నిర్వాహకులు నిర్ణయించుకొని బుధవారం తీర్మానం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపు మేరకు గ్రామ పెద్దల సూచన మేరకు స్వచ్ఛందంగా మూసి వేస్తున్నట్లు తీర్మానం చేసి ఆ ప్రతిని గ్రామ పెద్దలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి, కట్ట బిక్షం, కాంగ్రెస్ నాయకులు పంగ రామక్రిష్ణ, జాల రవిందర్‌రెడ్డి, దోనాల శ్రీనివాస్‌రెడ్డి, అబ్బిడి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దుచేయాలి



నల్లగొండలో సంతకాలు సేకరిస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండ రూరల్, జనవరి 31: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సేపట్టిన సమ్మెకు మద్దతుగా, కార్మిక సంఘాలకు వ్యతిరేకంగా తీసుక వచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, హమీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లాకేంద్రంలో బుధవారం సంతకాలు సేకరించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పల్లె నగేష్, సుంకరబోయిన వెంకన్న, వట్టిపల్లి వెంకన్న, రమేష్, రవి, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

చండూరు రూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ కోరారు. మండలంలోని దోనిపాముల, జోగిగూడెం, ఇడికూడ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు కార్మికులకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి శంకర్, ముంత వెంకటేశ్వర్లు, దాసరి కృష్ణయ్య, వెంకటాచారి, నాగిళ్ళ లక్ష్మయ్య, నారపాక యాదయ్య, బిక్షమయ్య, వెంకటయ్య, రమేష్, పుష్పలత, ధనమ్మ తదితరులున్నారు.

దామరచర్ల: దేశవ్యాప్తంగా ఈనెల 16న చేపట్టనున్న సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారికి ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ భైరం దయానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, ఎస్‌కే. సుభాని తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్య దర్శుల పదవులకు నిర్వహించిన ఎన్నికల్లో 449ఓట్లకు గాను 416 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడిగా కంభంపాటి రవి, మెహన్‌రెడ్డిపై 9 ఓట్లతో, కార్యదర్శిగా దాసపత్రి జనార్ధన్, రజీనీకాంత్‌పై 17ఓట్లతో గెలుపొందారు. ఎన్నికైన అధ్యక్షకార్యదర్శులకు నియామక పత్రాలు అందజేశారు.

హాలియా: అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమతిపురుషోత్తం, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మున్నా, చింతకాయల వెంకటేశ్వర్లు, అబ్దుల్ హలీం, అంజాద్ఖాన్, షేక్ జానీ, జలీల్, నిమ్మల శ్రీకాంత్‌రెడ్డి, కొట్టాల శ్రీను, గ్రామస్థులు దైద కాశయ్య, సీత, నాగరాజు, ఇరిగి కొండలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా: ది హాలియా టైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయిటిపాముల శ్రీనివాస్, కార్యదర్శిగా మునిని యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఆయిటిపాముల రాము, కోశాధికారిగా చేపూరి శ్రీనివాసచారి, గౌరవ అధ్యక్షుడిగా గడ్డం రమణయ్య, కొంగరి రవి, సలహాదారులుగా ఆదిమూల ఆంజనేయులు, సభ్యులుగా హరిబాబు, చైతన్యనాయక్, గడ్డం కృష్ణ, శ్రీను, బ్రహ్మచారి, శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

చింతపల్లి: చింతపల్లి ఎస్ఐగా బి.యాదయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సతీష్‌రెడ్డి భూవివాదం కేసులో గత సంవత్సరం డిసెంబరు 10న సస్పెన్షనకు గురయ్యారు. నల్లగొండ వీఆర్‌లో ఉన్న యాదయ్య బదిలీపై చింతపల్లి ఎస్ఐగా వచ్చారు.

తిప్పర్తి: తిప్పర్తి ఎస్ఐగా రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్. ధర్మ నల్లగొండ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కట్టంగూర్ ఎస్ఐ రాజు బదిలీపై తిప్పర్తికి వచ్చారు.

సంక్షిప్త సమాచారం..

నల్లగొండ టౌన్: మంచి పుస్తకాలు పిల్లల మనోవికాసానికి దోహదపడతాయని మేళ్లదుప్పలపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సీహెచ్ వెంకటేశం అన్నారు. గ్రామానికి చెందిన రచయిత, ఉపాధ్యా యుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాఠశాలకు ఉచితంగా కథల పుస్తకాలు అందజేశారు. బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు, బహుమతి పుస్తకాలతో విద్యార్థులకు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందజేయడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, ఉపాధ్యాయులు రాఘవాచారి, కోమటిరెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు రూరల్: మండలంలోని సింగారం గ్రామంలో సర్పంచ్ గుర్రాల పరమేష్ ఆధ్వర్యంలో బీఆర్. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్టికోటి వెంకట్‌రెడ్డి, జిల్లా వెంకటేష్, నారాయణరెడ్డి, మేడి చంద్రస్వామి, దయాకర్, కోడి యాదయ్య, ఉపేందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

డిండి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అవసరంలేని చోట కళాశాలలకు అనుమతి ఇస్తున్నారని ఆరోపించారు. కళాశాలలో ప్రయోగశాలలు లేకున్నా ప్రాక్టికల్ చేసినట్లు చూపి మార్కులు వేస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. సమావేశంలో దేవేందర్, సంతోష్, కుమార్ ఉన్నారు.

మర్రిగూడ: బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమంలో మాట్లాడారు. బాల వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. పదవీకాలం ముగిసిన మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్‌ను సన్మానించారు.

మాడ్గులపల్లి: మండలంలోని తోపుచర్లలో పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ 50గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించామని, 19 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు. కార్య క్రమంలో సర్పంచ్ మంగా యాదయ్య, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, ఉప సర్పంచ్ గున్‌రెడ్డి మణెమ్మశ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు నరేందర్, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: లయన్స్‌క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ మిత్ర అధ్యక్షుడు అంకం చంద్రమౌళి అన్నారు. దేవరకొండ వృద్ధాశ్రమంలో వృద్ధాశ్రమానికి రూ.10వేలు అందజేసిన లయన్స్‌క్లబ్ సభ్యుడు పులిపాటి సందీప్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు చెరిపల్లి జయలక్ష్మి, పగిడిమర్రి జానకి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ జిల్లా నూతన కమిటీ నియామకం చెల్లుబాటు కాదని ఏఐఎస్ఎస్‌డీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో మద్దిమడుగు భిక్షపతి అధ్యక్షతన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎలాంటి సంప్రదింపులు చేపట్టకుండా చేపట్టిన కమిటీ నియామకం చెల్లదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారి, జిల్లా నాయకులు కూర శ్రీకాంత్, చిట్యాల గోపాల్, యేకుల అంబేడ్కర్, రమావత్ బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు: మండలంలోని కల్మెర మాజీ సర్పంచ్ గుంటకండ్ల సత్తిరెడ్డి 17వ వర్ధంతిని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి విగ్రహానికి సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగోజు వెంకటాచారి, గుంటకండ్ల కమలమ్మ, మధుసూదన్‌రెడ్డి, తోటకూరి యాదయ్య, తండు గిరిబాబు, యాట సుధాకర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, చంద్రయ్య, మారయ్య, సైదులు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న పి. రాఘవేందర్ సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ కమిషనరేట్ నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

మిర్యాలగూడ టౌన్: సాగర్ ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేయాలని బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఆయకట్టు పరిధిలో 30శాతం మంది రైతులు వరి సాగు చేస్తున్నారని, కొందరు ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారన్నారు.

చిట్యాలరూరల్: గ్రామపంచాయతీల పాలకవర్గ సమయం పూర్తయినందున ప్రత్యేక అధికారులను నియమించకుండా ఎంపీటీసీలకు ప్రత్యేక అధికారాలు కల్పించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్ ఒక ప్రకటనలో కోరారు.